

ఎస్జీఎఫ్ బాక్సింగ్ క్రీడలు ప్రారంభిస్తున్న దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి



పరస్పరం తలపడుతున్న కుకునూరుపల్లి, కొండపాక మండలాల విద్యాధికారులు సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి

# క్రీడలతో మానసిక దృఢత్వం

- కొండపాకలో జోనల్ స్థాయి బాక్సింగ్ క్రీడలు ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్, డీఈఓ
- అండర్ 14, అండర్ 17 క్రీడాకారుల ఎంపిక

**కొండపాక, నవంబర్ 20 (ఆంధ్రప్రభ) :** క్రీడలలో పాల్గొనడం ద్వారా పోటీతత్వం ఏర్పడడంతో పాటు విద్యార్థులకు మానసిక దృఢత్వం సమకూరుతుందని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. కొండపాక మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్లో 68వ జోనల్ స్థాయి బాక్సింగ్ క్రీడా పోటీలతో పాటు క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం బుధవారం వారిరువురు లాంచనంగా ప్రారంభించారు .ఈసందర్భంగా విద్యార్థులు కోలాటం ఆడుతూ అతిథులను ఆహ్వానించారు. ప్రారంభోత్సవస్థానిక హెచ్ఎంసముద్రాల శ్రీనివాస్ అధ్యక్షొపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు దేవేందర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. క్రీడల పట్ల అభిమానం పెంచుకోవాలన్నారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవడం పట్ల ఉద్యోగాలు సాధించవచ్చునని విద్యార్థులకు తెలిపారు. అండర్ 14, అండర్ 17 విభాగంలో బాలబాలికలకు జోనల్ స్థాయి ఎంపికలు చేపట్టారు. బాక్సింగ్ క్రీడల నిర్వాహక స్థానిక పిడి నర్రభాస్కర్ రెడ్డి, వ్యవహరించగా విఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ వంగ మహేందర్ రెడ్డి విజేతలకు బహుమతుల పదానోత్సవంచేశారు. మెదక్ జిల్లా బాక్సింగ్ కోచ్ బహదూర్ సింగర్, సెక్రటరీ శ్రీకృష్ణ మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్జీ ఎఫ్ జిల్లా సెక్రెటరీ సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినికి సన్మానం



పవిత్రను శాలువాతో సన్మానిస్తున్న బీజేపీ నేతలు

**గజ్వేల్,నవంబర్ 20( ఆంధ్ర ప్రభ):** ఉత్తరప్రదేశ్ లో వచ్చే నెల డిసెంబర్ 10 నుండి నిర్వహించే ఎస్ జి ఎఫ్ అండర్-14 జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు గజ్వేల్ అర్ అండ్ అర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థిని పవిత్రను బుధవారం గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు చెప్యాల వెంకట్ రెడ్డి, నరసింహ ముదిరాజ్, నాయిని సందీప్, మైస విజయ్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కుంకుమ రాణి, ఉపాధ్యక్షురాలు మంతూరి మమత, బిజెపి నాయకులు మఠం మహిపాల్ యాదవ్, పవన్ కుమార్, దయాకర్ రెడ్డి, ఏలేశ్వరం ఎల్లం, అశోక్ స్వామి లు శాలువాతో సన్మానించి అభినందించారు.

# తెలంగాణ రాష్ట్రానికి ఏమి చేశారని సంబరాలు

- ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి



మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్ రెడ్డి

**గజ్వేల్, నవంబర్ 20 (ఆంధ్ర ప్రభ) :** తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేశారని విజయోత్సవ సభలు జరుపుకుంటున్నారో ప్రజలకు ప్రజలకు జవాబు చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో అసత్యపు ప్రచారాలతో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ది ఫెయిల్యూర్ ప్రభుత్వం అని అనేక హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫార్మా పేరుతో రైతులపై అక్రమ కేసులు పెడుతున్నందుకు విజయోత్సవాలు చేస్తున్నారని ప్రశ్నించారు. రైతులను రుణ మాఫీ ఎగ్గొట్టినందుకా?, పెన్షన్లు 4000 పెంచుతామని చెప్పి తప్పినందుకా?, ఆడబిడ్డలకు మహాలక్ష్మి ద్వారా 2500 రూపాయలు ఇస్తామని చెప్పి తప్పినందుకా? అదేవిధంగా చదువుకున్న ప్రతి ఆడబిడ్డకు స్కూటీలు ఇస్తామని చెప్పి మాట తప్పినందుకా?, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డకు తులం బంగారం ఇస్తామని చెప్పి మర్చిపోయినందుకా?, రైతులకు 500 రూపాయలు ప్రత్యే ఎకరానికి బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేసినందుకా?, రైతులకు రైతు భరోసా రైతుబంధు ఎగ్గొట్టినందుకకా?, 20 ఏళ్ల క్రితం నిర్మించుకున్న ఇండ్లను హైదరాబాద్ పేరుతో కూల్చివేస్తున్నందుకా?, విద్యార్థులకు స్కాలర్షిప్ లు 2వేల కోట్ల రూపాయలు ఇవ్వనందుకా?, చదువుకున్న నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వనందుకా?, పల్లెలను ఆర్థికంగా దివాలా తీయిస్తున్నందుకా?,ఎందుకు విజయోత్సవ సభలు నిర్వహించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కేసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతంగా పురోగమించిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత పాలనతో తెలంగాణ రాష్ట్రం తిరోగమన బాట పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నోరు అదుపులోకి పెట్టుకోవాలనిమాజీ సీఎం కేసీఆర్ ను విమర్శించే అర్హత లేదన్నారు. ప్రజలు, విద్యార్థులు రైతులు మహిళలు ఉద్యోగ సంఘాలు రేవంత్ రెడ్డి అసమర్థ నిర్ణయాల వలన రోడ్లపైకి వచ్చి ధర్నాలు, నిరసనలు చేపడుతున్నారన్నారు.

# విజయానికి ఓటమి పునాది

- అభినందన సభలో డీఈఓ శ్రీనివాస్ రెడ్డి



**కొండపాక, నవంబర్ 20 ( ఆంధ్రప్రభ );** విజయంతో వరించే సంతోషం కంటే ఓటమితో వశమయ్యే అనుభవమే జీవితంలో వ్యక్తిని స్థిరంగా నిలుపుతుందని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొండపాక మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థినిల అభినందన సభలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక హెచ్ఎం విఠల్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. గెలుపు ఓటములను సమదృష్టితో స్వీకరించాలన్నారు. పోటీలలో క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలన్నారు. విజయంతో బాధ్యత మరింత పెరుగుతుందన్నారు. ఓటమితో కుంగిపోకుండా కష్ట పడాల్సిన అవసరాన్ని గుర్తెరగాలని విద్యార్థులకు సూచించారు. కొండపాక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు నవంబర్ నెలలో జరిగిన జాతీయ, ఉమ్మడి రాష్ట్రస్థాయి, తెలంగాణ రాష్ట్రస్థాయి సహాపలు పాఠ్యాంశాలలో ప్రదర్శించిన ప్రతిభాపాటవాలను ప్రశంసిస్తూ అభినందించారు. రానున్న పదవ తరగతి పరీక్షలలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల నోడల్ అధికారి పెద్ది విట్టల్, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, హారతి, రామస్వామి, మహేంద్రరెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, బాలమల్లయ్య, సత్యలక్ష్మి, రాకేష్ , రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు
# హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



**గజ్వేల్, నవంబర్ 20 (ఆంధ్రప్రభ ):** ఈనెల లో నిర్మల్ మరియు మహబూబాబాద్ జిల్లాలలో రాష్ట్రస్థాయి నెట్ బాల్ మరియు సేపక్ తక్ర పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నెట్ బాల్ లో ఎన్. వరుణ్ తేజ, సెపక్ తక్రాలో పి. వినయ్ పాల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు విజయ రేఖ తెలిపారు.ఈక్రీడాకారులు డిసెంబర్ నెలలో చెన్నైలో జరిగే జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి ఆడనున్నారన్నారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. కృష్ణ , ఉపాధ్యాయులు అభినందించారు.

# నేడు జన విజ్ఞాన వేదిక మండల స్థాయి చెకుముకి పరీక్ష



పరీక్ష నిర్వాహకుడు రామచంద్రం

**జగదేవ్‌పూర్, నవంబర్ 20 (ఆంధ్రప్రభ) :** తెలంగాణ రాష్ట్ర జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నేడు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జగదేవపూర్ నందు 10:30 గంటలకు నిర్వహించబడునని ఇట్టి పరీక్షకు పాఠశాల స్థాయిలో నిర్వహించిన పరీక్షలో ప్రథమ స్థానంలో నిలిచిన 8 వ తరగతి 9వ తరగతి పదవ తరగతికి చెందిన ఒక్కొక్క విద్యార్థినిని అనగా , ఒక్కొక్క మీడియంలో ముగ్గురిని మాత్రమే పరీక్షకు తీసుకొని రావాలని జన విజ్ఞాన వేదిక సిద్దిపేట జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు చేర్యాల రామచంద్రం తెలియజేశారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **29.11.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942511167 | కాకర్లపూడి | తండ్రి నర్సరాజు | ఇంటి నెం.25-29-6/ఎ, మయూరినగర్, 1వ అంతస్తు, అశోక్‌నగర్, రామచంద్రాపురం, సంగారెడ్డి, తెలంగాణ - 502032 | 18-04-2024 | 1,64,239.08 |
| జూబ్లీహిల్స్ | 103942512407 | సంగుబొట్ల రంగనాథ్ | తండ్రి సంగుబొట్ల | ఫ్లాట్ నెం.305, బివిఆర్ ఎన్‌క్లేవ్, మల్లారెడ్డి నగర్, రైస్‌మిల్ దగ్గర, అమీనాపూర్, బీరంగూడ, మెదక్, సంగారెడ్డి, తెలంగాణ 502032 | 19-07-2024 | 4,31,672.46 |

**వేలం తేది : 29.11.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్